రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## అక్రమ నిర్మాణం కూల్చివేత

**ఘట్‌కేసర్, జనవరి 19, ప్రభాతవార్త:** హెచ్ఎండిఏ, గ్రామపంచాయతీల నుంచి ఏలాంటి అనుమతి పొందకుండా నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చౌదరిగూడ పంచాయతీ కార్యదర్శి పి.శో భారాణి హెచ్చరించారు. ఘట్‌కేసర్ మండ లం చౌదరిగూడ పంచాయతీ పరిధి సర్వేనంబర్ 805/బి, 809పార్ట్ లోని జోడిమెట్ల శ్రీనివాసకాలనీ ప్లాట్ నంబర్ 1 లో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై స్థాని కులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ఆదేశాలతో గ్రామకార్యదర్శి శోభారాణి సిబ్బందితో వెళ్లి జేసీబితో అక్రమ కట్టడాన్ని కూల్చివేయించారు. అనుమతి లేని నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవా లని ఉన్నతస్థాయి అధికారులు తమకు ఆదేశాలు జారీ చేశారని నిర్మాణదారులు నిర్ణిత అనుమతులు పొందిన తర్వాతనే గృహనిర్మాణాలు చేసుకోవాలని ఆమె స ్పష్టం చేశారు. కాగా జాతీయరహదారి జోడిమెట్ల నుంచి వెంకటాపూర్, చౌదరి గూడ వెళ్లే రోడ్డు వెంట కొందరు నాయకుల సహకారంతో అనుమతి లేకుండా నిర్మా ణాలు షెటర్లు, ఇండ్ల నిర్మాణాలు చేస్తు న్నారని స్థానికులు ఆరోపించారు. నామ మాత్రంగా సిబ్బంది కూల్చివేసి వెళ్లపోగా అక్రమ నిర్మాణ దారులు తిరిగి మర మ్మత్తులు చేసి నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటున్నారని వాటిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## రైతులు వరిలో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలి : ఎఓ పద్మావతి

**బొంరాస్‌పేట్,జనవరి19,ప్రభాతవార్త ః**

రైతులు వరిలో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిపద్మావతి అన్నారు. గురువారం నాడు మండల పరిధిలోని రేగడిమైలారం,గౌరారం గ్రామాలలో వరిపొలాలను ఆమే పరిశీలించారు.వరి నాటువేసే సమయంలో రైతులు కాలిబాటలను ప్రతి రెండు మీటర్లకు 20సెం,,మీటర్ల కాలిబాటలను వదులుకోవాలన్నారు.ఈ కాలిబాటలను ఏర్పాటు చేయడం వలన ఎక్కువగా గాలి వరిపైరులోకి ప్రవేశించడం వలన దుబ్బలకు అధికంగా ఆక్సి జన్ అందుతుందని అన్నారు.దీని వలన మొక్కలలో కిరణజన్య సంయోగక్రియ బాగాజరిగి మొక్కలు పచ్చదనంతో నిండి పంటలలో అధిక దిగుబడులు వస్తాయన్నారు.ఎరువులు చల్లేందుకు వీలుగా ఉటుందన్నారు.నారుమడులలో ఎక్కువగా జింకు లోపాన్ని గుర్తించడం జరిగిందని నివారణ కోసం 2గ్రాముల జింక్‌సల్ఫేట్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు రేణుక,హేమ,రైతులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతిలో విద్య కీలకమైనది

### -మంత్రి సబితారెడ్డి



కందుకూరు మండలంలో మన ఊరు మన బడి రివ్యూ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

**కందుకూరు, జనవరి 19, ప్రభాతవార్త:**

దేశ ప్రగతిలో విద్య ప్రధానమైనదని విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఅర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబిఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కందుకూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో మన ఊరు మనబడ కార్యక్రమం లో బాగంగా ప్రజా ప్రతినిదులు అధికారులతో సమీక్షా సమావేశంన నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో అవరసరాలు విద్యార్థుల సంఖ్య, చేపట్టిన కార్యక్రమాలు, వాటి ప్రగతి వంటి అంశాలపైన సమీక్షించారు. గ్రామాల వారిగా ప్రజా ప్రతినిదులు ఎదుర్కొం టన్న సమస్యలు పాఠశాలలకు కావలసిన సదుపాయాలు అవుసరాలు విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... బడీడు పిల్లలందరు బడిలోనే ఉండేలా చూడాలని ప్రభుత్వం నాణ్యమైన విద్యతోపాటు మంచి పౌష్టికాహారం అందించడంతోపాటు పాఠ్యపుస్తకాలను స్కూల్ యూనిఫాం అందిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని గురుకులాలను ఏర్పాటు చేయడం కళాశాలలను ప్రజలు అందుబాటులోకి తేవడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బి జంగారెడ్డి, ఎంపిపి జ్యోతి, ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి,పిఎసిఎస్ చేర్మెన్ చంద్రశేఖర్, ఎంపిడిఓ వెంకట్‌రాములు, ఎంఇఓ క్రిష్ణయ్య సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 11 నుండి 14 వరకు టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షలు

### -జిల్లా విద్యాశాఖాధికారి సుశీద్రరావు

**చేవెళ్ళ, జనవరి 19, ప్రభాతవార్త :**

టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షలను ఫిబ్రవరి 11 నుండి 14 వరకు నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి సుశీద్రరావు తెలిపారు. 2021-22 విద్యా సవంత్సరంకు టైలరింగ్, డ్రాయింగ్,లోయర్, హ య్యర్ పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్దులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హయత్‌నగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సరుర్‌నగర్ పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులు తమ హాల్‌టికెట్‌లను బిఎస్ఇ. తెలం గాణ.జిఓవి.ఇన్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

# కంటి వెలుగు దేశానికి ఆదర్శం

**-ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలి : మంత్రి మల్లారెడ్డి**
**-పాల్గొన్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్**
**-తాండూరులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పైలేట్ రోహిత్ రెడ్డి, కలెక్టర్ నిఖిల**

### మేడ్చల్ జిల్లాలో

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 19, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తుందని, జిల్లాలోని ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాల్లో కంటి పరీక్షలు చేయించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సూచించారు. గురువారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మల్కారం ప్రాథమిక పాఠశాలలో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. దీనిలో మంత్రితో పాటు మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ కూడ పాల్గొన్నారు. ఆ తరువాత కంటి వెలుగు శిబిరం పనితీరును మంత్రి, కలెక్టర్ పరిశీలించారు. కంటి వెలుగు శిబిరాల పనితీరు ఏర్పాట్లను డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ వివరించారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు కంటి బాధతో ఉండకూడదన్న లక్ష్యంతో కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి కంటి పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించటంతో పాటు అవసరం ఉన్న వారికి కళ్ల అద్దాలు కూడ పంపిణీ చేస్తుందని అన్నారు. గ్రామాల్లో, మున్సిపాల్టీల్లోనూ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ప్రజలు కంటి దావాఖానాలకు వెళ్లకుండ ఉండటానికి కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. కళ్లద్దాలు, మందులు పంపిణీ చేయటం కూడ జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. దశలవారీగ జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో కంటి పరీక్షల కోసం శిబిరాలు నిర్వహించి పూర్తి చేస్తారని అన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ పేద ప్రజలు కంటి చూపుతో ఇబ్బందులు పడుతుంటారని మంచి ఉద్దేశంతో కంటి సమస్యలు తీర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. 2018లో కంటి వెలుగు మొదటి విడత నిర్వహించి విజయవంతం అయిందని, రెండవ విడత కంటి వెలుగు కూడ విజయవంతం కావటానికి ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు



.కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి పరిశీలిస్తున్న మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ హరీశ్, తదితరులు

చేయించుకోవాలని, పరీక్షలు చేయించుకున్న వారికి రీడింగ్ కళ్లద్దాలను ఇవ్వటంతో పాటు ప్రత్యేకంగ అవసరమైన వారికి కళ్లఅద్దాలకు నేరుగా ఇళ్లకు పంపించటం జరుగుతుందన్నారు. గ్రామాల్లో,పట్టణాల్లో కంటి వెలుగు శిబిరాలు నిర్వహించే తేదీలను ముందుగానే ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఉండి కంటి వెలుగును రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ హరీశ్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు,కమిషనర్, వైద్యఅధికారులు, సిబ్బంది, ఆశవర్కర్లు, నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వికారాబాద్ జిల్లాలో

**తాండూరు, జనవరి 19, ప్రభాతవార్త:** కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు వెలుగులు పంచే విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని స్థానిక ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు మున్సిపల్ పరిధిలోని పాతతాండూరు బస్తీ దవాఖానలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల, అదనపు కలెక్టర్ రాహూల్ శర్మలతో కలిసి



పరీక్షలు నిర్వహించిన వారికి కంటి అద్దాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల ఆరోగ్యం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు కంటి సమస్యలతో బాధపడుతున్న వారి కోసం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. 100రోజుల పాటు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కంటి వెలుగు కార్యాక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు వారికి అవసరమైన మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. అవసమైన వారికి కంటి శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ లోని పెద్ద ఆసుపత్రికి తరలించి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించడం జరుగుతుందని వివరించారు. ప్రైవేట్‌లో శస్త్ర చికిత్స చేసుకోవాలంటే ఒక్కొక్కరికి రూ.40 వేల నుండి రూ.50వేల వరకు ఖర్చు భరించాల్సి ఉంటుందని, కానీ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శస్త్ర చికిత్సలు కూడ ఉచితంగా చేయించడం జరుగుతుందని తెలిపారు. కంటి వెలుగు కార్యాక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్, తాండూరు ఆర్డీఓ అశోక్‌కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ వినయ్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నేతలు, వైద్య అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాబడి వైపు ప్రగతి రథచక్రాలు

**☛బీవోసీ ద్వారా రీజియన్‌లో తాండూరు డిపో అగ్రస్థానం**
**☛పెళ్లిళ్లు, విహారయాత్ర, శబరి టూర్ల ద్వారా పెరిగిన ఆదాయం**
**☛డీఎం సమత కృషి**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

అదే డిపో. అవే పాత బస్సులు. పని చేస్తున్న సిబ్బంది కూడా పాత వారే. కానీ ఆదాయం మాత్రం పెరిగింది. రెండు నెలల్లో 2 లక్షల లాభాలు డిపో ఖాతాలో పడ్డాయి. బస్ ఆన్ కాంట్రాక్ (బీవోసీ) ద్వారా ఈ లాభాలు సాధించి రంగారెడ్డి రీజియన్‌లో తాండూరు డిపోకు అగ్రస్థానంలో నిలుచుంది. కేవలం నెలల్లోనే బీవోసీ పద్ధతిన 97 బస్సుల ద్వారా ఆదాయం అమాంతంగా పెరిగింది. స్కూలు విద్యార్థుల విహారయాత్రకు 36 బస్సులు, వివాహాది శుభకార్యాలకు 56 బస్సులు, శబరిమలకు 5 బస్సులను నడిపి లాభాలు గడించారు. తమ డిపోకు రూ.2 లక్షల ఆదాయం రావడంతో అధికారులు, సిబ్బంది సంబర పడుతున్నారు. కేవలం రెగ్యులర్ షెడ్యూళ్ల ద్వారా ప్రయాణీకులను తరలించడమే కాకుండా ఇలా కాంట్రాక్టు పద్ధతిన బస్సులను నడిపితే డిపోకు ఆదాయం వస్తుందని అంటున్నారు. ఈ విజయం వెనక డిపో మేనేజరు సమతారెడ్డి కృషి ఉందని ఉన్నతాధికారులు అభినందిస్తున్నారు. వాస్తవానికి జిల్లాలో ఆర్టీసీ నష్టాలబాటలో నడుస్తున్న విషయం జగమెరిగిన సత్యం. అందులో తాండూరు డిపో కూడా తక్కువేమీ కాదు. 2022-23 ఆర్థిక సంవత్సరం (డిసెంబరు నాటికి)లో రూ.1.64 కోట్ల నష్టాల్లో కొట్టుమిట్టాడుతోంది. నెలకు రూ.12 లక్షల వరకు నష్టాలు చవిచూస్తున్నాయి. ఈ డిపోకు రోజూ 12 లక్షల రూపాయల రాబడి సమకూరుతోంది. అయితే, రోజూ 13 నుంచి 14 లక్షల రూపాయల రాబడి సమకూరితే డిపో నష్టాలను అధిగమించవచ్చని అధికారుల అంచనా. రోజుకు లక్ష నుంచి రెండు లక్షల వరకు అదనపు కలెక్షన్లు రావాల్సి ఉన్నది. ఇప్పుడున్న ప్రయాణీకులలో చాలామంది సొంత వాహనాలు, ఆటోలు, జీపులను ఆశ్రయిస్తున్నాయి. తద్వారా రాబడి అనుకున్నంతగా సమకూరడం లేదు. బీవోసీపై అధికారులు ఫోకస్ పెట్టారు. తాండూరు డిపో నుంచి హైదరాబాద్, మహబూబ్‌నగర్, శ్రీశైలం రూట్ల కంటే ఛత్తీస్‌ఘడ్, దండెవాబ, సుకుమా వెళ్లే బస్సుల ద్వారా భారీ కలెక్షన్లు ఉన్నాయి. ఈ రూట్లలో కిలోమీటరుకు రూ.42 రాబడి సమకూరుతోంది.



డిపోస్థాయి అధికారులకు సూచనలిస్తున్న మేనేజరు సమత

మిగిలిన రూట్లకు కిలోమీటరుకు రూ.38 మాత్రమే వస్తున్నాయి. ఈ క్రమంలో బీవోసీపై దృష్టి సారించిన డిపోమేనేజరు సమత రెగ్యులర్‌గా కిందిస్థాయి అధికారులతో సమీక్షిస్తున్నారు. విద్యాసంస్థలను, ప్రింటింగ్ ప్రెస్‌లను సందర్శిస్తున్నారు. పెళ్ళిళ్ల సమాచారం కోసం ప్రింటింగ్ ప్రెస్‌లకు వెళ్లి అడ్రస్‌లు సేకరిస్తున్నారు. నేరుగా వారి ఇండ్లకు వెళ్లి తమ బస్సులను పెళ్లి కోసం అద్దెకు తీసుకోవాలని కోరుతున్నారు. ఈసారి ఫిబ్రవరి నుంచి మే వరకు పెళ్లిళ్ల సీజన్‌పై మరింత ఫోకస్ పెట్టి ఆదాయం సమకూర్చుకుంటామని చెబుతున్నారు. విద్యాసంస్థల నుంచి విహారయాత్రకు తరలించేందుకు బస్సులు కేటాయిస్తామని యాజమాన్యాలకు తమ టారీఫ్ వివరిస్తున్నారు. పల్లెవెలుగు బస్సులకు కిలోమీటరుకు రూ.69, ఎక్స్‌ప్రెస్ బస్సులకు 72 రూపాయలు ఛార్జీ నిర్ణయించారు. 12 గంటల ఎంగేజీ కింద 250 కిలోమీటర్లు, 24 గంటలకు 500 కిలోమీటర్ల మేరకు ఛార్జీలను నిర్ణయిస్తామని తెలిపారు.

### కార్మికుల భద్రతకు యాజమాన్యం పథకాలు

కార్మికుల భద్రత కోసం ఆర్టీసీ యాజమాన్యం పలు పథకాలను అమలు చేస్తోంది. యూనియన్ సూపర్ సాలరీ అకౌంట్ (యుఎస్ఎస్ఏ) కింద రూ.52 లక్షల ప్రమాద బీమా అందించనున్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ప్రాణాలు కోల్పోతే ఈ పథకం కింద రూ.52 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని డిపోమేనేజరు వెల్లడించారు. గ్రాంట్ హెల్త్ ఛాలేంజ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి సీవియర్ ఉన్న వారికి తార్నాకా ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల ఉచిత టెస్టులు నిర్వహించగా 200 మంది కార్మికులు వివిధ దీర్ఘకాలిక రోగాల బారినపడినట్లు గుర్తించారు. వారికి తక్షణమే ఆసుపత్రిలో చేర్పించి ప్రాణాలు నిలబెట్టారు. తాండూరు డిపోలో కూడా ఇద్దరు పేషంట్లకు సకాలంలో వైద్య సేవలు అందించారు.

### సిబ్బందికి పునశ్చరణ తరగతులు : డిఎం

ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్లకు పునశ్చరణ తరగతులు నిర్వహించి వారి నైపుణానికి పదును పెడుతున్నట్లు డిపోమేనేజరు సమత తెలిపారు. ఇటీవల తమ డిపోలో కార్మికులకు శిక్షణ ఇప్పించామని చెప్పారు. పని ఒత్తిడి నుంచి ఎలా బయటపడాలని, ప్రయాణీకులతో ఎలా మసలు కోవాలనే అంశాలు ప్రధానంగా ఉన్నాయని తెలిపారు. అన్నివర్గాల ప్రజల నుంచి వచ్చే ఒత్తిడిని నవ్వుతూనే జయించాల్సి ఉంటుందని అన్నారు. విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. ఆర్టీసీ రెగ్యులర్ ఉద్యోగులే కాకుండా హైర్ బస్సుల డ్రైవర్ల తీరు బాగా లేకుంటే తప్పిస్తామని స్పష్టం చేశారు.

## గోదుమకుంట గ్రామాన్ని సందర్శించిన లద్దాఖ్ బృందం



గోదుమకుంట గ్రామ పంచాయతీని సందర్శించిన లద్దాఖ్ బృందం

**కీసర,జనవరి19,ప్రభాతవార్తః**

మండలంలోని గోదుమకుంట గ్రామాన్ని జమ్మూ కాశ్మీర్‌లోని లద్దాఖ్ బ్లాక్ డెవలప్‌మెంట్ చైర్మన్ బిడిఓలతో కలిసిన బృందం,ఎన్ఐఆర్‌డి అధికారులతో కలిసి గురువారం సందర్శించారు.ముందుగా మండల పరిషత్ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఐఆర్‌డి హెడ్ ప్రొఫేసర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ గోదుమకుంట గ్రామంలో నిర్మించిన శ్మశానవాటిక,హరితహరం నర్సరీ,చెత్త సేకరణ కేంద్రాలను సందర్శించి చాలా బాగున్నాయన్నారు.జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్ద ద్వారా మహిళా స్వయం సహాయక బృందాలు పొందుతున్న ప్రయోజనాలను గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి,ఎంపిడిఓ రమాదేవి, ఎంపిఓ మంగతాయారు,ఎన్ఆర్ఈజిఎస్ ఈసి అర్పిత,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు,ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్,పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు,వార్డు సభ్యులు పుట్ట బాలరాజు గౌడ్,చీర శేఖర్,కురుమ రజిత శ్రీ మహేష్,సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,తాండూరి సంధ్య దశరథ్,నాచారం పద్మ యాదగిరిగౌడ్,మంచాల స్వరూప పెంటయ్య,జంగం శివలింగం యాదవ్,కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ క్షేత్రంలో వరినాటును పరిశీలించిన అధికారి రమేశ్

**శామీర్‌పేట, జనవరి 19, ప్రభాతవార్త**

అలియాబాద్‌లోని వ్యవసాయ క్షేత్రాన్ని శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్ సందర్శించి వరినాటు వేసేందుకు పోసిన తుకంను పరిశీలించి నాటు వేసే విధానాన్ని పరిశీలించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలోని మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో వరినాటు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిని మండల వ్యవసాయ అధికారి రమేశ్ సందర్శించి పరిశీలించి వరినాటు వేసే పద్దతులను, ఎరువులు, మందుల వాడకం గురించి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి తెలిపారు. రైతులు వరినాటు వేసే విధానం, వరిసాగు, ఎరువులు,మందుల వాడకంపై వ్యవసాయ అధికారులు సూచనలు,సలహాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కె.కృష్ణారెడ్డి అన్నారు.



అలియాబాద్‌లోని మండల రైతు బంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో వరినాటును పరిశీలించిన శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్

# రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది

**-రాష్ట్రంలో రైతులను రాజు చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదే**
**-పట్నం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి సబితారెడ్డి**

**ఇబ్రాహింపట్నం, జనవరి 19, ప్రభాతవార్త:**

రైతులు అభివృద్ధి సాధిస్తేనే రాష్టం దేశం అభివృద్ధి సాధిస్తుందని రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర విద్యా శాఖమాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఇబ్రాహింపట్నం మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీక కార్యక్రమానికి ముఖ్యఅథితిగా హజరైనారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని రైతు సంక్షేమనాకి రైతుబందు, రైతు భీమా, రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్, రైతలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించడం మార్కెట్ వసతులకు కల్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్టంలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా అమలు జరుపాలని ప్రజలు ఎదురు




పట్నం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతున్న సబితారెడ్డి, పాల్గొన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

చూస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో తీసుకున్న మిషన్ కాకతీయ ప్రాజెక్టుల నిర్మాణం వలన ఈరోజు తెలంగాణ రాష్టంలో భూగర్బ జలాలు పెరిగాయని సాగునీరు, తాగునీరు సమస్య లెకుండా పోయిందన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు దరకల్పించేలా మార్కెట్ కమిటీలు పనిచేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రైతుల సంక్షేమ కార్యక్రమాలు విత్తనాలు ఎరువులు అందేబాటులో ఉండేలా రైతులకు చేరే విధంగా మార్కెట్ కమిటీలు ముందుండలని సూచించారు. మార్కెట్ యార్డుల పట్ల రైతులలో నమ్మకం కలిగేలా పాలకవర్గాలు పనిచేయాలని సమస్యల పరిష్కారంలో తమవంతు సహకారం ఉంటుందని సూచించారు. ఈ ప్రాంతం రాబోయే రోజులలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాధిస్తుందని హైద్రాబాద్ గ్రీన్‌ఫార్మాసిటి ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఫార్మాకు అనుబందంగా మెడికల్ కాలేజీ, హస్పిటల్ ఏర్పాటు భూనిర్వాసితులకు అభివృద్ధి పర్చిన ప్లాట్లను అందజేయజడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా స్తానిక శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... పెద్దచెర్వు సుందరీకరణకు నిధులు మంజూరైనాయని సూచించారు. ఇబ్రాహింపట్నం మార్కెట్ యార్డు లాబాల బాటలో నడుస్తుందని ఇది కొనసాగేలా చూడాలని లాబాల పలాలను రైతులకు అందిచేలా పాలక వర్గాలు పనిచేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీ ప్రమాన స్వీకారం చేశారు. చైర్మన్‌గా ఏర్పుల చంద్రయ్య, వైస్ చేర్మెన్‌గా కల్వకోలు రవీందర్‌రెడ్డి, తో పాటు పాలకవర్గం సభ్యులచేత జిల్లా మార్కెటింగ్ అధికారి చాయాదేవి ప్రమణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం లో అర్డీఓ వెంకటాచారి, జిల్లా రైతుబందు కంమిటీ అధ్యక్షులు వేంగేటి లక్ష్మారెడ్డి, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డిప్రశాంత్ కుమార్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చేర్మెన్ సత్తు వెంకట్‌రమనారెడ్డి, మున్సిపల్ చేర్పర్సన్ కప్పరి శ్రవంతి, అకుల యాదగిరి ఎంపిపి కృపేష్, తదితరులు పాల్గొన్నారు.

